# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ డిసెంబర్ 23 సోమవారం 2024


వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 152

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

**నవోదయ పాఠశాలలకు స్థలాలు ఇవ్వండి!**



2లో



# ఆ రోజు ఏం జరిగిందంటే..

**సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై దర్యాప్తుక్రమంలో 10 వేల వీడియోలను విశ్లేషించి ఆధారాలు సేకరించామని నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ ఘటనలో రేవతి చనిపోయిన విషయం ముందుగా తనకు తెలియదని అల్లు అర్జున్ చెబుతున్నారని..**

**సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనను వివరించిన సీపీ సీవీ ఆనంద్**

**దాదాపు 10 వేల వీడియోలను విశ్లేషించామని వెల్లడి**



# సంక్రాంతి నుంచి రేషన్ దరఖాస్తులు!

**అర్హులైన పేదలకు కొత్తగా రేషన్ కార్డులు అందించేందుకు సంక్రాంతి నుంచి దరఖాస్తుల స్వీకరణకు పౌరసరఫరాల శాఖ సిద్ధం అవుతోంది. ఇందుకోసం ఆదాయ పరిమితి, ఇతర అర్హతలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు.**



**ఆదాయ పరిమితి కొంత పెంపు?**

**మార్గదర్శకాలు రూపొందిస్తున్న అధికారులు**

**వచ్చే సమావేశంలో చర్చించనున్న క్యాబినెట్**

హైదరాబాద్: అర్హులైన పేదలకు కొత్తగా రేషన్ కార్డులు అందించేందుకు సంక్రాంతి నుంచి దరఖాస్తుల స్వీకరణకు పౌరసరఫరాల శాఖ సిద్ధం అవుతోంది. ఇందుకోసం ఆదాయ పరిమితి, ఇతర అర్హతలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల్లో ఆదాయ పరిమితిని పరిశీలించారు. గతంలో ఉన్న మార్గదర్శకాల్లో మార్పుచేర్పులు చేయనున్నట్లు సమాచారం. ఆదాయ పరిమితి కొంత పెంచాలని అధికారులు ప్రతిపాదించనున్నట్లు తెలిసింది. వారంలోపే రాష్ట్ర క్యాబినెట్ భేటీ కానున్నట్లు సమాచారం. ఈలోగానే తాజా మార్గదర్శకాలను ఖరారుచేసి సమర్పించనున్నారు. పౌరసరఫరాలశాఖ ప్రతిపాదనలపై మంత్రిమండలి చర్చించి తుది నిర్ణయం తీసుకోనుంది. పాత మార్గదర్శకాల్లో ఆదాయ పరిమితి.. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50 లక్షలు, పట్టణాలు, నగరాల్లో రూ. 2 లక్షలుగా ఉంది. ఈ మొత్తాన్ని కొంత పెంచాలని భావిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఉన్న వార్షిక ఆదాయ పరిమితిని రూ. 10-20 వేల వరకు పెంచే ప్రతిపాదన ఉన్నట్లు తెలిసింది. భూమి విషయానికి వస్తే.. 3.5 ఎకరాల్లో పొలం, 7.5 ఎకరాల్లోపు మెట్ట భూమి అర్హతలుగా గతంలో ఉన్నాయి.

2.82 కోట్ల లబ్ధిదారులు.. లక్షల్లో అర్జీలు

రాష్ట్రంలో ఇప్పటికే 89.99 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో మొత్తం 2.82 కోట్ల మంది లబ్ధిదారులుగా ఉన్నారు. ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చేందుకు వచ్చిన దరఖాస్తుల్లో ప్రతిపాదిత లబ్ధిదారుల సంఖ్య 26 లక్షలుగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం జనవరిలో నిర్వహించిన ప్రజాపాలనలో కొత్త రేషన్‌కార్డుల డిమాండ్‌పై అంచనా వేశారు.

## అల్లు అర్జున్ ఇంటిపై దాడి.. స్పందించిన కిషన్‌రెడ్డి



ఢిల్లీ : అల్లు అర్జున్ ఇంటిపై పలువురు దాడి చేసిన ఘటనకు సంబంధించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ఇది రాష్ట్రంలోని శాంతి భద్రతలను దిగ్భ్రాంతికి గురి చేసే ఘటన ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతలు ఏ విధంగా ఉన్నాయో అనడానికి ఇదొక ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. పౌరులకు రక్షణ కల్పించడంలో పరిపాలన అసమర్థతను ఇలాంటి సంఘటనలు ప్రతిబింబిస్తాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కళాకారులను, సినీ పరిశ్రమను టార్గెట్ చేయడం ప్రమాదకరమైన ఆనవాయితీగా మారిందని మండిపడ్డారు. ఈ ఆందోళన కాంగ్రెస్‌కు మద్దతుగానా?, లేక స్పాన్సర్డ్‌గానా అని ప్రశ్నించారు కిషన్‌రెడ్డి.

## ఈసీ సమగ్రతను నాశనం చేసే కుట్ర



దిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో ఎన్నికల సంఘం (ఈసీ) మార్పులు చేయడాన్ని తప్పుబట్టారు. ఈసీ సమగ్రతను నాశనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పన్నిన కుట్రలో ఇదొక భాగమని ఆరోపించారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై మోదీ ప్రభుత్వం చేస్తున్న దాడికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని అన్నారు. “ఎన్నికల కమిషన్‌ను నిర్వీర్యం చేయడానికి మోదీ ఇంతకు ముందు ఎన్నికల కమిషనర్లను నియమించే ఎంపిక కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించారు. ఇప్పుడు వారు చేసే కుట్రలు బయటకు రాకుండా ఉండేందుకు మార్పులు చేస్తున్నారు.

## మోదీకి కువైట్ అత్యున్నత పురస్కారం



కువైట్ భారత ప్రధాని నరేంద్రమోదీకి కువైట్ ప్రభుత్వం ఆదివారం తమ దేశ అత్యున్నత పౌర పురస్కారం ‘ద ఆర్డర్ ఆఫ్ ముబారక్ ది గ్రేట్’ను ప్రదానం చేసింది. కువైట్ రాజు షేక్ మెషాల్ అల్-అహ్మద్ అల్-జబేర్ అల్-సబా దీనిని అందజేశారు. గతంలో అమెరికా మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్, జార్జ బుష్, బ్రిటన్ రాజు ఛార్లెస్ తదితరులు దీన్ని అందుకున్నారు. వివిధ దేశాల నుంచి మోదీకి ఇంతవరకు 20 అంతర్జాతీయ పురస్కారాలు లభించాయి. కువైట్ ఇచ్చిన తాజా పురస్కారాన్ని భారత ప్రజలకు, ఇరు దేశాల మిత్రబంధానికి అంకితం చేస్తున్నట్లు మోదీ పేర్కొన్నారు. తొలుత కువైట్ రాజప్రాసాదం వద్ద అధికారిక స్వాగతంతో పాటు గౌరవ వందనాన్ని ఆయన అందుకున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన రంగాల్లో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత బలపడటానికి తీసుకోవాల్సిన చర్యలపై కువైట్ రాజుతో చర్చలు జరిపారు. యువరాజు షేక్ సబా అల్-ఖలీద్ అల్-సబాతోనూ సమావేశమయ్యారు. రక్షణ, ఔషధ రంగం, ఐటీ, ఫిన్‌టెక్ వంటి కీలక రంగాల్లో సహకారంపై చర్చించినట్లు మోదీ ట్వీట్ చేశారు. ఇరుదేశాల మధ్య సాధారణ భాగస్వామ్యాన్ని వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. చర్చలు అద్భుతంగా సాగాయని మోదీ ‘ఎక్స్’లో పోస్ట్ చేశారు. భవిష్యత్తులో రెండు దేశాల స్నేహబంధం మరింతగా వికసిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. కువైట్‌లోని 10

లక్షలమంది భారతీయుల సంక్షేమానికి రాజు తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. భారత్ పర్యటనకు రావాల్సిందిగా ఆయన్ని ఆహ్వానించారు.

# కాంగ్రెస్ మోసపూరిత వైఖరిపై చర్చపెట్టాలి

హైదరాబాద్: రైతు భరోసా ఎగవేతకు సిద్ధమైన కాంగ్రెస్ సర్కార్ మోసాన్ని ఎండగట్టాలని రైతులకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఆంక్షలు, కోతల పేరుతో రైతుభరోసాకు ఎగనామం పెట్టేందుకు కాంగ్రెస్ సర్కార్ వేస్తున్న ఎత్తులను చిత్తుచేయాలని సూచించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని ప్రగల్భాలు పలికి అధికారంలోకి రాగానే రేవంత్‌రెడ్డి ఒక్క పంటకూ ఇస్తలేదని నిప్పులు చెరిగారు. రైతు ప్రయోజనాలకు ఘోరీ కడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరిపై ఊరూరా చర్చపెట్టాలని కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన తెలంగాణ రైతాంగానికి బహిరంగలేఖ రాశారు. అసెంబ్లీ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా విషయంలో స్పష్టత ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. అసలు సంగతిని అతితెలివిగా పక్కదారి పట్టించారని విమర్శించారు. రైతులు అప్రమత్తంగా ఉండి గ్రామ గ్రామాన కాంగ్రెస్ సర్కార్ వైఖరిని ఎండగట్టాలని కోరారు.



అటెన్షన్ డైవర్షన్ జిమ్మిక్కులు

‘శాసనసభలో రైతు భరోసా విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఎటూ తేల్చలేదు. పైగా సంబంధంలేని అంశాలను చర్చకు తెచ్చి అతి తెలివితో పకదారి పట్టించాడు. బాగా అలవాటైన అటెన్షన్ డైవర్షన్ జిమ్మికులు ప్రదర్శించాడు! కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి చూస్తే కోతలు, కొర్రీలు పెట్టి రైతు భరోసాను సగానికి సగం ఎగవేసే ఎత్తుగడతో ఉన్నట్టు అర్థమవుతున్నది. తిండిపెట్టే రైతుకు తొండి చేసి పైసలు ఎగ్గొట్టే పన్నాగం ప్రారంభమైంది! విధివిధానాలు, మార్గదర్శకాలు ఏమీ సభలో చెప్పకుండా సంక్రాంతి తర్వాత రైతు భరోసా వేస్తం అని ఒక్క మాట చెప్పి తప్పించుకున్నారు’ అని కేటీఆర్ పేర్కొన్నారు.

రైతన్న ప్రయోజనాలకు ఘోరీ

‘రైతుబంధుకు బొందపెట్టి పనికిమాలిన షరతులు విధించి అరకొరగా రైతుభరోసా అమలు చేసి మిమ్ముల్ని నిండాముంచే పెద్ద దోఖా జరగబోతున్నది. అప్రమత్తంగా ఉండాల్సిన సమయమిది. మోసపోకుండా జాగ్రత్తగా ఉండాల్సిన సందర్భమిది. స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాటడం కోసం మాయోపాయాలు చేసి పెట్టుబడి సాయానికి పూర్తిగా ఘోరీ కట్టే ఘోరాలు చేయబోతున్నరు. వంచనను గ్రహించి ఆంక్షలు వద్దని ఆందోళన చేయాల్సిన వేళ ఇది ! ఇప్పుడు మేలోకపోతే భరోసా ఉండదు.. గోస మాత్రమే మిగులుతది. ఉమ్మడి రాష్ట్రంలో సాగుసంక్షోభంలో మునిగి వెన్ను విరిగిన తెలంగాణ అన్నదాతను ఆదుకోడానికి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయంలో విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టింది. ఆగమైన ఎవుసం బాగుపడ్డది. రైతుకు పెట్టుబడి సాయం అందించేందుకు కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం వ్యవసాయాన్ని పండుగలా మార్చడంలో కీలక పాత్ర పోషించింది.

వేగుచుక్క

# “నవోదయా”ల ఏర్పాటుకు స్థలాలు ఇవ్వండి.

వేగుచుక్క న్యూస్, హైదారాబాద్, డిసెంబర్ 22:



ఇటీవల కేంద్ర కేబినెట్ జగిత్యాల, నిజామాబాద్ జిల్లాలో నవోదయల ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆదివారం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ తో కలిసి ఈ రెండు జిల్లాల్లో నవోదయల ఏర్పాటుకు ఒక్కోచోట సుమారు 20 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా రెండు జిల్లాల్లో పలు ప్రతిపాదిత స్థలాలను ఎంపీ, సీఎంకు వివరించారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులను ఎంపీ అర్వింద్ వివరిస్తూ, మాధవ్ నగర్ ఆర్ఓబి 50-50 పద్ధతిలో మంజూరు చేయబడిందని, అడివి మామిడిపల్లి ఆర్ఓబి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైనప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులను మళ్ళించిందన్నారు. కాంట్రాక్టర్లు సకాలంలో బిల్లులు అందక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, దీనివల్ల పనుల్లో కొంత జాప్యం జరుగుతుందన్నారు. ఇవేగాకుండా ఇతర ఆర్వోబీల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉందని, కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేసి , పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలని కోరారు. జిల్లాలో ప్రతిపాదిత జక్రాన్ పల్లి ఎయిర్పోర్ట్ పనులకు సంబంధించి ఓఎల్ఎస్ సర్వే ని రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేసి కేంద్రానికి నివేదించాలని కోరారు. మరోవైపు జగిత్యాల పట్టణంలో కేంద్రీయ విద్యాలయం సైతం మంజూరయ్యే దశలో ఉందని, దీనికి కూడా స్థల అన్వేషణ చేయాలని సీఎంని కోరారు. జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ఎంపీ అర్వింద్ తో కలిసి జగిత్యాల పట్టణానికి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాల పై ముఖ్యమంత్రితో చర్చించారు. తమ విజ్ఞప్తుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించారని ఎంపీ అర్వింద్ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

**ఆర్ఓబి నిర్మాణాల పెండింగ్**
**బిల్లులు మంజూరు చేయండి**
**జక్రాన్ పల్లి ఎయిర్పోర్ట్**
**ఓఎల్ఎస్ సర్వే చేసి కేంద్రానికి నివేదించండి**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరిన ఎంపీ అర్వింద్**
**సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి**

# ఆ రోజు ఏం జరిగిందంటే..

హైదరాబాద్: సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై దర్యాప్తుక్రమంలో 10 వేల వీడియోలను విశ్లేషించి ఆధారాలు సేకరించామని నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ ఘటనలో రేవతి చనిపోయిన విషయం ముందుగా తనకు తెలియదని అల్లు అర్జున్ చెబుతున్నారని.. అసలు వాస్తవమేంటని ఆదివారం నగర నేరవార్షిక సమావేశంలో మీడియా అడిగిన ప్రశ్నకు సీపీ బదులిచ్చారు. ‘కేసు దర్యాప్తు స్థితిలో ఉంది. విషయం న్యాయస్థానం పరిధిలో ఉండటంతోపాటు మరికొద్ది రోజుల్లో వాదనలు జరగబోతున్నందున ఎక్కువగా మాట్లాడలేం. ఈ ఘటనపై మా సోషల్ మీడియా టీం, స్థానిక పోలీసులు వారం రోజుల నుంచి దాదాపు 10 వేల వీడియోలను సేకరించారు. మీడియా ఛానెళ్లలో ప్రసారమైన దృశ్యాలు, సోషల్‌మీడియా ఖాతాల్లోని వీడియోలు, సీసీ కెమెరాల ఫుటేజీలు అన్ని క్రోడీకరించి పది నిమిషాల వీడియో తయారు చేశాం. ఆ వీడియో చూసి మీరే నిర్ణయించుకోండి..’ అంటూ వీడియోను ప్రదర్శించారు. 3న ఎస్‌హెచ్‌వో థియేటర్‌ను సందర్శించి.. అల్లు అర్జున్ వస్తే జనం గుమిగూడే పరిస్థితి ఏర్పడుతుందని భావించారు. ప్రత్యేకషోకి రావొద్దని చిత్రబృందానికి తెలియజేయాలని థియేటర్ యాజమాన్యానికి లిఖితపూర్వక ఆదేశాలిచ్చారు. (లేఖ ప్రతిని ప్రదర్శించారు).

4వ తేదీ రాత్రి సుమారు 9.15 గంటలకు అల్లు అర్జున్ కుమార్తె, ఆయన మామ ఫార్చునర్ కారులో థియేటర్‌కు వచ్చారు. ఆ కారు కోసం గేటు తీయడంతో ఒక్కసారిగా జనం లోపలికి పరుగులు పెట్టారు. తొక్కిసలాట వంటి పరిస్థితి నెలకొంది. స్కార్పియో కారులో అల్లు అర్జున్ కుమారుడు థియేటర్‌లోకి వచ్చాడు.

9.25 గంటలకు రేవతి (మృతురాలు), తన కుమారుడు శ్రీతేజ్‌తో కలిసి థియేటర్ గేటు నుంచి లోపలికి వచ్చారు. అప్పటికే అక్కడ జనం కిక్కిరిసి గందరగోళం నెలకొనడంతో ఆమె భర్త, కుమార్తె వేరే వైపు వెళ్లాల్సి వచ్చింది. రేవతి వారి కోసం ఆందోళనతో ఫోన్ చేస్తూ కనిపించారు.

9.28- 9.34 గంటల సమయానికి ముషీరాబాద్ మెట్రోస్టేషన్, ఆర్టీసీ ఎక్స్‌రోడ్- సంధ్య థియేటర్ వరకు అర్జున్ కార్ సన్‌రూఫ్ నుంచి పైకి లేచి నిలబడి జనానికి అభివాదం చేస్తూ వచ్చారు. స్టీల్‌వంతెన, మెట్రోస్టేషన్, ఇతర థియేటర్ల నుంచి జనం

ఆయన వైపు పరుగులు తీశారు. 9.35 గంటల సమయంలో అర్జున్ దాదాపు 40-50 మంది వ్యక్తిగత భద్రతా సిబ్బందితో థియేటర్ మెయిన్‌గేటులోకి ప్రవేశించారు. 9.35- 9.40 గంటల మధ్య థియేటర్ లోయర్ బాల్కనీకి దారితీసే గ్రిల్ గేటు మార్గంపై జనప్రవాహం పెరిగింది. ఈ క్రమంలో గ్రిల్‌గేటు విరిగి తొక్కిసలాటకు దారితీసింది.

# నిజామాబాద్ జిల్లాను వైద్య సేవల హబ్ గా తీర్చిదిద్దాలి









వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 22

: ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ నిజామాబాద్ జిల్లాను వైద్య సేవల హబ్ గా తీర్చిదిద్దాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ వైద్యాధికారులకు హితవు పలికారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రూ. 38.75 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఎం.సీ.హెచ్, క్రిటికల్ కేర్ యూనిట్లను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభోత్సవాలు చేశారు. అందుబాటులోకి వచ్చిన నూతన వైద్య సేవలను పరిశీలించి, వైద్యాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కోటీ 56 లక్షల రూపాయల వ్యయంతో రెంజల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రారంభించారు. నిజామాబాద్ లోని జిల్లా జనరల్ ఆసుపత్రిని సందర్శించి వివిధ విభాగాలను తనిఖీ చేశారు. రోగులను పలకరించి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో వైద్య సేవల స్థితిగతులపై వివిధ విభాగాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఒక్కో విభాగం వారీగా జీజీహెచ్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఇంకనూ అవసరమైన సౌకర్యాలు, వైద్యులు, సిబ్బంది ఖాళీలు, వైద్య పరికరాల ఆవశ్యకత గురించి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ మంత్రి దృష్టికి తెచ్చారు. సదుపాయాలను మెరుగుపరుస్తూ, ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సమీక్షలో పాల్గొన్న జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, రాకేష్ రెడ్డి తదితరులు కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. జీజీహెచ్, ఎంసీహెచ్ ఆసుపత్రులలో బోరు మోటార్ల ఏర్పాటుకు అవసరమైన వ్యయాన్ని తన నియోజకవర్గ కొత్త నిధుల నుండి మంజూరు చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సమీక్ష సందర్భంగా ప్రకటించారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, వైద్య సేవల విషయంలో నిజామాబాద్ జిల్లాకు ఇదివరకు ఎంతో మంచి పేరు ఉండేదని, ప్రస్తుతం కూడా వైద్యులు, సిబ్బంది అందరూ అంకితభావం, నిబద్ధతతో పనిచేస్తూ పూర్వ ప్రతిష్టను పునరుద్ధరింపజేయాలని సూచించారు. ప్రభుత్వపరంగా ఎన్ని సదుపాయాలు కల్పించినా, వైద్య సేవల్లో లోపాలు ఉంటే ప్రయోజనం శూన్యంగా మారుతుందన్నారు. పేదలకు మెరుగైన సేవలు అందించడమే పరమావధిగా ప్రతి ఒక్కరు సేవా తత్పరతతో విధులు నిర్వర్తిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని హితవు పలికారు. ప్రభుత్వ వైద్యులు విధులకు ఎగనామం పెట్టి ప్రైవేట్ క్లినిక్ లు, ప్రైవేట్ ప్రాక్టీస్ లకు పరిమితమైతే సహించే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్వహణపరమైన లోపాలను సరిదిద్దుకుని, వచ్చే ఉగాది నాటికి వంద రోజుల్లోపు పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించేలా అంకితభావంతో పని చేయాలని సూచించారు. సబ్ సెంటర్ మొదలుకుని జిల్లా ఆసుపత్రులు, జీజీహెచ్ హాస్పిటల్ కు అవసరమైన అన్ని సదుపాయాలు తక్షణమే సమకూరుస్తామని, వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేసి అధునాతన వైద్య పరికరాలను మంజూరు చేస్తామని అన్నారు. ఆయా ప్రాంత ప్రజల అవసరాలు, దూర భారం తదితర అంశాలను బట్టి రాష్ట్రంలో ఎన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా వైద్యులు, సిబ్బంది సేవాభావంతో విధులు నిర్వర్తిస్తే సర్కారీ దవాఖానాల పట్ల ప్రజల్లో భరోసా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల వారు హైదరాబాద్ కు వెళ్లేందుకు దూరభారమైనందున మధ్యస్థంగా ఉన్న నిజామాబాద్ జిల్లాలో మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్యారోగ్య శాఖ పనితీరులో మార్పు రావాలని, నిజామాబాద్ జిల్లాను వైద్య సేవల హబ్ గా తీర్చిదిద్దాలని మంత్రి ఉద్బోధించారు. మందుల కొరత, వైద్య సేవలలో నిర్లక్ష్యం అనే ఫిర్యాదులు లేకుండా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. నిజామాబాద్ జిల్లాకు వాస్క్యులర్ యాక్సెస్ సెంటర్, ట్రామా కేర్ యూనిట్, కాన్సర్ చికిత్స కేంద్రాన్ని వచ్చే మూడు, నాలుగు నెలల వ్యవధిలోనే మంజూరు చేసేందుకు చొరవ చూపుతానని తెలిపారు. సమీక్షా సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, డీఎంఈ డాక్టర్ వాణి, అదనపు కలెక్టర్ అంకిత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రికి ఘన స్వాగతం పలికిన అధికారులు, ప్రజాప్రతినిధులు**

హెలికాప్టర్ ద్వారా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లను జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు.

**•రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ**
**•పీ.హెచ్.సీ, ఎం.సీ.హెచ్, క్రిటికల్ కేర్ యూనిట్లకు ప్రారంభోత్సవాలు**
**•ఉమ్మడి జిల్లాలో వైద్యారోగ్య శాఖ పనితీరుపై అధికారులతో సమీక్ష**
**•వచ్చే ఉగాది నాటికి పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలని ఆదేశం**
**•వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేస్తాం**
**మౌలిక సదుపాయాల మెరుగుదలకు తక్షణ**
**•మంజూరీలు ఇస్తామని వెల్లడి**
**•విధులను విస్మరించి ప్రైవేట్ క్లినిక్ లు నిర్వహిస్తే ఉపేక్షించబోమని స్పష్టీకరణ**
**•సేవా భావంతో పనిచేస్తూ**
**•సర్కారీ వైద్యం పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని డాక్టర్లకు ఉద్బోధ**

# ఏడాదిలో 307 శాతం లాభం..




తమ ఇన్వెస్టర్లకు ఒక్క ఏడాదిలోనే ఏకంగా 307 శాతం లాభాలు అందించింది ఓ స్మాల్ క్యాప్ కంపెనీ స్టాక్. ఇప్పుడు 1:10 రేషియోలో స్టాక్ స్ప్లిట్ ప్రకటించింది. అంటే ఒక షేరు ఉంటే 10 షేర్లుగా మారతాయి. ఈ కంపెనీ స్టాక్స్ గురించి ఇప్పుడే తెలుసుకోండి. స్మాల్ క్యాప్ కేటగిరీకి చెందిన ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ తమ ఇన్వెస్టర్లకు మంచి లాభాలు అందించింది. ఇప్పుడు స్టాక్ స్ప్లిట్ ప్రకటించింది. 1:10 నిష్పత్తిలో ఒక్కో స్టాక్‌ను 10 షేర్లుగా విభజించనుంది. ఇందుకు రికార్డు తేదీని జనవరి 11, 2024 గా నిర్ణయించింది. రికార్డు తేదీ నాటికి తమ డీమ్యాట్ ఖాతాలో ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ కంపెనీకి చెందిన షేర్లు కలిగి ఉన్న వారికి ఈ స్టాక్ స్ప్లిట్ వర్తిస్తుంది. అంటే ఒక షేరు ఉంటే 10 షేర్లుగా మారనున్నాయి. మరోవైపు.. ఫ్రాంక్లిన్ షేరు గత 5 రోజుల్లో సుమారు 4 శాతం మేర లభపడింది. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో కాస్త ఒడుదొడుకులైకు లోనై రూ. 43. 50 వద్ద స్థిరపడింది. ఈ మేరకు స్టాక్ స్ప్లిట్ గురించి డిసెంబర్ 28, 2023 నాటి కంపెనీ బీఎస్ఈ ఫైలింగ్ లో పేర్కొంది ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ కంపెనీ. సెబీ - లిస్టింగ్ ఆబ్లిగేషన్, డిస్క్లోజర్ అవసరాలు రెగ్యులేషన్ 42, 2015 నిబంధన ప్రకారం రూ. 10 ముఖ విలువ కలిగిన ఒక్కో ఈక్విటీ షేరును రూ. 1 ఫేస్ వాల్యూ గల 10 షేర్లుగా విభజించనున్నట్లు తెలిపింది. అందుక జనవరి 11, 2024 ని రికార్డు తేదీగా నిర్ణయించినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఫ్రాంక్లిక్ పేర్కొంది. ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 47. 35గా ఉంది. అలాగే 52 వారాల కనిష్ఠ ధర రూ. 8.87గా ఉంది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 15. 74 కోట్లు. ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ షేర్లు గత 6 నెలల్లో 241 శాతం లాభపడ్డాయి. ఈ సంవత్సరం 307 శాతం పెరిగాయి. గత సంవత్సరంలో 326 శాతం రాబడిని అందించాయి. గత మూడు సంవత్సరాలలో చూసుకుంటే షేర్లు 220 శాతం పెరిగాయి. ఏడాది క్రితం ఈ కంపెనీలో రూ. 1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే ఇప్పుటు వాటి విలువ రూ. 4.07 లక్షల వరకు వుంటుంది. అలాగే మూడేళ్ల క్రితం ఇన్వెస్ట చేసిన వారికి రూ. 3. 20 లక్షలు అవుతుంది.